క్లుప్తంగా

నేడు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం

దుగ్గిరాల: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ ఏపీ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ గురువారం తెలిపారు. మంగళగిరిలోని పెన్షనర్స్ హాలులో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశంలో సంఘం నాయకులు ఉరుసుపాటి బ్రహ్మయ్య మాదిగ పాల్గొని దిశా నిర్దేశం చేస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాదిగ ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

విద్యామిత్ర కిట్‌లు పంపిణీ



దుగ్గిరాల: పునఃప్రారంభం రోజునే మండలంలోని విద్యార్థులకు 'డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు' పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గురువారం దుగ్గిరాల మండల గ్రామాలలోని అన్ని పాఠశాలల 3,639 మంది విద్యార్థులకు వారి పాఠశాల సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు విద్యామిత్ర కిట్‌లను అందించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థలో పారిశుద్ధ్యం సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ అలీంబాషా తెలిపారు. గురువారం ఆయన నగరంలోని వివిధ వార్డులలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త ఎత్తకపోవడం లాంటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. నగర పాలక సంస్థలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి సీఐగా వీరాస్వామి బాధ్యతలు స్వీకరణ



మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ సీఐగా కె.వీరాస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ వినోద్‌కుమార్ వీఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న వీరాస్వామిని సీఐగా ఉన్నతాధికారులు నియమించారు. వీరాస్వామి గతంలో గుంటూరు అరండల్‌పేట, పెదకాకాని, గుంటూరు సీసీఎస్‌లో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన వీరాస్వామికి స్టేషన్ ఎస్‌ఐలు రవీంద్రనాయక్, హరిబాబు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

వేలం పాటకు బహిరంగ ప్రకటన

తాడేపల్లి రూరల్: కుంచనపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థాన భూముల కౌలుకు బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమిని కౌలుకు తీసుకునే కౌలు దారులు ఈనెల 17వ తేదీన దేవస్థాన ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న బహిరంగ వేలం పాటకు హాజరుకావాలని కోరారు. సర్వే నంబరు 91(15ఎ) 6.35 ఎకరాల విస్తీర్ణం గల భూమిని మూడేళ్ల (2025–28) మాత్రమే పాట పాడుకున్న వారికి హక్కు ఉంటుందని అన్నారు. పాటలో పాల్గొనే వారు ఎకరానికి రూ.18 వేలు డిపాజిట్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్‌ను డిపాజిట్ చెల్లించే సమయంలో అందజేయాలని అన్నారు. పాట కాల పరిమితి 2028 మార్చి 31 నాటికి ఎటువంటి నోటీసులతో సంబంధం లేకుండా దేవస్థానం వారు స్వాధీనం చేసుకుంటారని.. వివరాలకు 97042 64004ను సంప్రదించాలని కార్యనిర్వాహణాధికారి ఆ ప్రకటనలో కోరారు.

సీపీఐ సీనియర్ నేత రాంబాబు మృతి

తాడేపల్లి రూరల్: సీపీఐ సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ బండ్లమూడి రాంబాబు(75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ నాయకులు పెనుమాకలోని ఆయన భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ మంగళగిరి పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాదిజాన్‌బాబు, చేనేత రాష్ట్ర నాయకులు పిల్లల మర్రి నాగేశ్వరరావు, మోహనరావు, తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సుహాస్, గుంటక సాంబిరెడ్డి, హానోక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో
సామూహిక అక్షరాభ్యాసాలు

- చిన్నారులతో అక్షరాలు దిద్దించిన అంగన్‌వాడీ కార్యకర్తలు
- తల్లుల సమక్షంలో పిల్లల కేరింతలు
- రోజూ కేంద్రాలకు పంపాలని కోరిన అధికారులు



మంగళగిరి టౌన్ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల

మంగళగిరి టౌన్: అమ్మ ప్రేమను చూపించే అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలని ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ శకుంతల కోరారు. ఐసీడీఎస్ మంగళగిరి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నగర పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళావేదికలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సెక్టర్–1 పరిధిలోని తల్లులు, 3–5 సంవత్సరాల పిల్లలు హాజరయ్యారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరితే మంచి ఆరోగ్యం, విద్య ఉంటుందని తల్లిదండ్రులకు తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో ఏఎన్‌ఎమ్ సిబ్బందితో టీకా, ఆరోగ్య పరీక్షలు క్రమంగా ఉంటాయన్నారు. సీడీపీవో సరిత మాట్లాడుతూ.. మూడు నుంచి 5 ఏళ్ల చిన్నారులను అంగన్‌వాడీకి పంపించాలని కోరారు. ఎంఈఓ బాబు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: మంగళగిరి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తాడేపల్లి సెక్టార్‌లో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమెన్ డైరెక్టర్ వేణుగోపాల్ హాజరయ్యి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలని ఆయన తల్లులకు సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



ఫిరంగిపురం కార్యక్రమంలో సీడీపీవో అనూరాధ

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని మూడో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీవో అనూరాధ ప్రారంభించారు. చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఆమె మాట్లాడుతూ.. ఆటపాటల ద్వారా చిన్నారులకు అక్షరాలు దిద్దించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు, నూతన వస్త్రధారణ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు మల్లేశ్వరి, రమాదేవి, శోభా, అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.



తాడికొండలో అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు

తాడికొండ: లాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని గురువారం నిర్వహించారు. చిన్నారుల తల్లులు దగ్గరుండి తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. రోజూ చిన్నారులకు కోడిగుడ్డు, పాలు, మధ్యాహ్నం భోజనం తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు అంగన్‌వాడీ సూపర్ వైజర్ పి.సునీత తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అబిదా అలీ, లాం సెక్రటరీ అరుణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఎం.లక్ష్మీదేవి, కె.సామ్రాజ్యం, పి.విజయ దుర్గ, ఎస్‌కే శంషాద్, ఎస్‌కే పర్వీన్, పి.జ్యోతి, టి.కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



పెదవడ్లపూడిలో అక్షరాభ్యాసం చేస్తున్న విద్యార్థులు

పెదవడ్లపూడి (మంగళగిరి): పెదవడ్లపూడి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్ష్యరాభ్యాసం నిర్వహించారు. కేంద్రంలో జరిగే ప్రీ స్కూలు విద్యా బోధన, అందిస్తున్న ఉచిత పథకాలను తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పి వినియోగించుకోవాలని సూపర్‌వైజర్ జి.భవాని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు యు.కల్పన, ఎం.సాంబ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించాలి



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు స్టీవెన్

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యపై యాజమాన్యం స్పందించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ విజ్ఞప్తి చేశారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 191 రోజులుగా కార్మికులు దీక్షలు నిర్వహిస్తున్నారని.. యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. ప్రతి కార్మికుడు వయసు మీద పడి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వేముల దుర్గారావు, కె.ఆదినారాయణ, సూర్య ప్రకాష్, కార్మికులు ఇమాంబీ, ఆశీర్వాదం, గురవయ్య, సారమ్మ, సుభాని, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎంసీకి రూ.3.40 కోట్ల విలువైన వాహనాలు



ఎంటీఎంసీకి చేరుకున్న కాంఫాక్టర్ వాహనం

మంగళగిరి, మంగళగిరి టౌన్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థకు సుమారు రూ.3.40 కోట్ల విలువైన మూడు అధునాతన వాహనాలు గురువారం చేరాయి. చెత్తను తరలించేందుకు వినియోగిస్తున్న రెండు కాంఫాక్టర్లు ఎంటీఎంసీకి చేరుకున్నాయి. ఒక్కో కాంఫాక్టర్ ధర రూ.1.48 కోట్లు. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంఫాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు. ఈ వాహనాలు వినియోగంలోకి వస్తే ఎక్కడా చెత్త బయటకు కనిపించదని.. వాహనాల నుంచి రోడ్లపై చెత్త పడదని అధికారులు చెబుతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో బీటీ రహదారులపై ఏర్పడే గుంతలు పూడ్చేందుకు రూ.1.48 లక్షల విలువైన పార్ట్ హోల్ రిపేర్ వాహనాలను కూడా అధికారులు ఎంటీఎంసీకి సమకూర్చారు. త్వరలో స్థానిక మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

బాలలతో పని చట్టరీత్యా నేరం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సమతావాణి

తాడికొండ: మండలంలోని పొన్నెకల్లు, రావెల, బేజాత్‌పురం, పాములపాడు, గరికపాడు, లచ్చన్నగుడిపాడు, దామరపల్లి, ఫణిదరం గ్రామాల్లో చైల్డ్ రైట్స్ అడ్వకేసీ పౌండేషన్–క్రాఫ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం–2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.సమతావాణి మాట్లాడుతూ బాలలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాలలందరూ పాఠశాలల్లో ఉండేలా చూడాల్సిన బాధ్యత గ్రామబాలల సంక్షేమ, రక్షణ కమిటీ చూడాలని చెప్పారు. కార్యక్రమాల్లో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకట్, పాములపాడు సర్పంచి బి.శివరామకృష్ణ, రావెల సర్పంచ్ బి.శ్రీదేవి, కార్యదర్శులు షేక్.మహ్మద్‌జానీ, మల్లేశ్వరి, స్వర్ణలత, సృజన, జరీనా, డి.రాజరాజేశ్వరి, తిరుపతమ్మ, కె.శ్రీనివాస్‌రావు, లక్ష్మీనరసమ్మ, జస్టినా, అనూరాధ, రాజకుమారి, మస్తాన్‌బీ, బ్యూలా, మమత, జయరాజులు పాల్గొన్నారు.

డొంకరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఫిరంగిపురం: మండలంలోని 113.తాళ్లూరు గ్రామంలోని పొలాల డొంకరోడ్డు నిర్మాణానికి స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డి.ప్రభాకర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం డొంకరోడ్డు నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాడి రైతులకు సబ్సిడీ దానా బస్తాలను అందజేశారు. కె.ఏడుకొండలు, ఎ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీల నియామకం



తాడేపల్లి రూరల్: మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండల, గ్రామ కమిటీలను నియమిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆ కమిటీలను జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మంగళగిరి సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి గురువారం విడుదల చేశారు. ఆయా గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా..

మంగళగిరి రూరల్: ఆత్మకూరు అధ్యక్షులుగా జాలాది నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వెంగళ విజయకుమార్, ప్రధాన కార్యదర్శులుగా అన్నపురెడ్డి శ్యామ్ కుమార్ రెడ్డి, రామనాథం చైతన్యబాబు, తిరుమలకొండ రవిలతో పాటు ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. చినకాకాని గౌరవ అధ్యక్షులుగా మర్రి వెంకయ్య, అధ్యక్షులుగా మల్లవరపు కాంతారావు, ఉపాధ్యక్షులుగా కటారి రామనాగు, ప్రధాన కార్యదర్శులుగా పల్లికంటి ప్రసాద్, నక్కా జయకృష్ణతో పాటు ట్రెజరర్, కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. కాజ అధ్యక్షులుగా బొమ్ము శంకరరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు, కుక్కమళ్ల శేషు, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసరావు, మధుసూధన రెడ్డి, శివరామకృష్ణలతో కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

- కృష్ణాయపాలెం అధ్యక్షులుగా ఈపూరి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పెద్ది వెంకటేశ్వరరావు, దేవరాజు సునీల్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పాతూరి నాగేశ్వరరావులతో పాటు ట్రెజరర్, కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. కురగల్లు అధ్యక్షులుగా మైలా పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా తోట మురళీమోహనరావు, బేతపూడి జోసఫ్, ప్రధాన కార్యదర్శిగా తాడిబోయిన గోపీకృష్ణలతో పాటు కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. నవులూరు–1 అధ్యక్షులుగా బుల్లా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ సులేమాన్, తంగిరాల బుజ్జి, ప్రధాన కార్యదర్శులుగా షేక్ రబ్బాని, పచ్చల నవీన్‌బాబులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. నిడమర్రు అధ్యక్షులుగా గాదె సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా మండేపూడి రాజారత్నం, ప్రధాన కార్యదర్శులుగా కట్టిపోగు లిల్లీ గ్రేస్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. నీరుకొండ అధ్యక్షులుగా కురగంటి శేషయ్య, ఉపాధ్యక్షులుగా శిఖా బాజీ, రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనులతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. రామచంద్రాపురం అధ్యక్షులుగా దేవరపు సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డిలతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. ఎర్రబాలెం–1 అధ్యక్షులుగా షేక్ బుడేమియా, ఉపాధ్యక్షులుగా గాలి జాన్, సయ్యద్ ఆసిఫ్, ప్రధాన కార్యదర్శులుగా చల్లా సాంబశివరావు, షేక్ హుస్సేన్ బాషా, పెనుమాక దుర్గారావులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. ఎర్రబాలెం–2 అధ్యక్షులుగా లీలా శివకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా దానబోయిన నాగయ్య, దాసరి ప్రియానందం, ఆకుల శంకర్, ప్రధాన కార్యదర్శులుగా షేక్ వజీర్ అహమ్మద్, చిల్లపల్లి శ్రీరాములు, దొడ్డ బాబూరావులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. బేతపూడి గౌరవ అధ్యక్షులుగా తోట శంకర్, అధ్యక్షులుగా ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా బేతపూడి సురేష్, వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శులుగా రాజా రమేష్, గోపీ నరేష్, బాబూరావులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.
- నవులూరు–2 అధ్యక్షులుగా తాడిబోయిన గంగయ్య, ఉపాధ్యక్షులుగా శివరామ ప్రసాద్, నారాయణ, ప్రధాన కార్యదర్శులుగా షేక్ మాబూ జిలాని, వెంకటేష్‌నాయక్, ప్రసాద్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. నూతక్కి గౌరవ అధ్యక్షులుగా సాంబిరెడ్డి, అధ్యక్షులుగా కుర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా రామచంద్రారావు, రమేష్, ప్రధాన కార్యదర్శులుగా బ్రహ్మారెడ్డి, శ్రీరాములు, శివనాయక్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. పెదవడ్లపూడి గౌరవ అధ్యక్షులుగా భాస్కరరావు, అధ్యక్షులుగా భరత్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బాబావలి, అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా నరసారెడ్డి, కిరణ్, మహబూబ్ సుభానిలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.
- మెల్లెంపూడి అధ్యక్షులుగా రాజా రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా అలంబుడె రత్నరాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావులతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. పెనుమాక అధ్యక్షులుగా వెంకట శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా అంజిరెడ్డి, భుజంగరావు, ప్రధాన కార్యదర్శులుగా చెక్కా సతీష్, బషీర్, రవీంద్రలతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. ప్రాతూరు గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణ, అధ్యక్షులుగా షారోన్, ఉపాధ్యక్షులుగా నరేష్, యోబు, ప్రధాన కార్యదర్శులుగా సురేష్‌లతో పాటు కార్యదర్శులు, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. ఉండవల్లి గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షులుగా వీర శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రావణ్‌కుమార్, సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌లతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.
- చిర్రావూరు అధ్యక్షులుగా సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా రాంబాబు, కె.సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులుగా రాజా శంకర్‌లతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. వడ్డేశ్వరం అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మౌలాలి, లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శులుగా చక్రి, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ప్రభుదాస్‌లతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

తాడేపల్లి రూరల్: గుండిమెడ అధ్యక్షులుగా శివశంకర్, ఉపాధ్యక్షులుగా గంగాధరరావు, రత్నంరాజు, ప్రధాన కార్యదర్శులుగా రాజు, బుల్లి, మురళిలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. ఇప్పటం అధ్యక్షులుగా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి, సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డిలతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. కొలనుకొండ అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా రాంకి, ఖాజ, ప్రధాన కార్యదర్శులుగా నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావులతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. కుంచనపల్లి గౌరవ అధ్యక్షులుగా విజయేంద్రరావు, అధ్యక్షులుగా రాంబాబు, ఉపాధ్యక్షులుగా రవితేజ, జోజిబాబు, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంలతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

- కె.ఆర్. కొండూరు అధ్యక్షులుగా బుజ్జి, ఉపాధ్యక్షులుగా జార్జ్, తమ్మిరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. మంచికలపూడి అధ్యక్షులుగా సురేష్, ఉపాధ్యక్షులుగా బాలస్వామి, గణేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా శంకర్‌లతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. మోరంపూడి అధ్యక్షులుగా మహిధర్, ఉపాధ్యక్షులుగా హుస్సేన్, గోపి, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌లతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. పెదకొండూరు అధ్యక్షులుగా అశోక్ కుమార్, ఉపాధ్యక్షులుగా కిషోర్, సాంసోన్, ప్రధాన కార్యదర్శిగా కావూరి సాంసోన్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.
- పెదపాలెం అధ్యక్షులుగా తిమోతి, ఉపాధ్యక్షులుగా పరిశుద్ధరావు, ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వరరావులతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. పెనుమూలి అధ్యక్షులుగా మహబూబ్ సుభాని, ఉపాధ్యక్షులుగా శేషిరెడ్డి, సాంబశిరావు, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ హాఫీజ్ లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. పెరికలపూడి అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చిన్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వరరావులతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. రేవేంద్రపాడు అధ్యక్షులుగా మహేష్, ఉపాధ్యక్షులుగా షేక్ రహమతుల్లా, అజయ్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌లతో పాటు కార్యదర్శులు ఎన్నికయ్యారు. శృంగారపురం అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా విజయ్, పెదనాగయ్య, ప్రధాన కార్యదర్శిగా రామారావు లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.
- తుమ్మపూడి అధ్యక్షులుగా పృధ్వీరాజ్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్లా, నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా చింతయ్యలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. వీర్లపాలెం అధ్యక్షులుగా సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణ, సత్యానంద్, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

దుగ్గిరాల మండలం: చిలువూరు అధ్యక్షులుగా మహబూబ్ సుభాని, ఉపాధ్యక్షులుగా బాబూరావు, కాటయ్య, ప్రధాన కార్యదర్శులుగా షేక్ యూసుబా, ప్రసన్న, నాగరాజులతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. చినపాలెం అధ్యక్షులుగా వీరయ్య, ఉపాధ్యక్షులుగా దేవదాసు, సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులుగా శంకరులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. చింతలపూడి అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గోపి, నారాయణ, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేశ్వరరావులతో పాటు ట్రెజరర్, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. చుక్కపల్లివారి పాలెం అధ్యక్షులుగా సతీష్, ఉపాధ్యక్షులుగా కమలాకర్, బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా సాంబయ్యలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

- డి.పి.అగ్రహారం అధ్యక్షులుగా వెంకట కృష్ణ, ఉపాధ్యక్షులుగా వంశీ, శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శివనాగేశ్వరరావులతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. దుగ్గిరాల గౌరవ అధ్యక్షులుగా నాగరాజు, అధ్యక్షులుగా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా హనుమంతరావు, రవిబాబు, ప్రధాన కార్యదర్శిగా మహబూబ్ సుభానిలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. ఈమని అధ్యక్షులుగా ధర్మారత్నం, ఉపాధ్యక్షులుగా వరప్రసాద్, రమేష్, ప్రధాన కార్యదర్శిగా రవిలతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు. గొడవర్రు అధ్యక్షులుగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వెంకట సురేష్‌లతో పాటు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయ్యారు.

రోడ్డుపై నిలిచిపోతున్న మురుగు!



గత కృష్ణా పుష్కరాల సమయంలో రోడ్డు విస్తరణలో భాగంగా మంగళగిరి-ప్రకాశం బ్యారేజ్ రహదారిలో ప్రకాశం బ్యారేజ్ వద్ద రోడ్డు ఆక్రమణలు తొలగించి సీసీ రోడ్ నిర్మాణం చేశారు. అప్పటి నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు వంద మీటర్ల దూరంలో రోడ్డుపైనే మురుగు నిలిచిపోతుంది. గత ప్రభుత్వ హయాంలో ఫుట్‌పాత్ కింద పైపులైను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా ఆ పైప్‌లైను షిల్ట్‌తో పూడుకుపోవడంతో ఆ సమస్య మళ్లీ మొదటికొచ్చింది. కేఎల్ రావు కాలనీ కొండ వెంట ఉన్న నివాసాల నుంచి మురుగు వచ్చి చేరడంతో 30 అడుగుల వరకు ఆ రహదారిలో మురుగు నిత్యం బీటీ రోడ్‌పై నిలిచిపోతోంది. మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. – తాడేపల్లి రూరల్

ఉచిత వైద్య శిబిరం

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు గ్రామంలో సంచారచంద్రన్న ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు శాంతి 97మందికి వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు అందించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారపు జాగ్రత్తల గురించి వారికి వివరించారు. రక్తహీనత లేకుండా పౌష్టికాహారం ఆకు కూరలు, క్యారెట్, బీట్‌రూట్, పాలు, గుడ్లు, పండ్లు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న, ఏఎన్‌ఎం ఆంతోనిరాణి, ఆశా కార్యకర్తలు పద్మ, సుజాత, జోజమ్మ, శాంతరాణి, శాంతకుమారిలు పాల్గొన్నారు.